కలెక్టర్‌ను కలిసి గౌడ సంఘం నాయకులు

జహీరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:
పట్టణంలో తాలుకా గౌడసంఘం భవనం నిర్మించడంతోపాటు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని తాలుకా గౌడసంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైద్రాబాద్‌లో రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిశారు. ఈసందర్భంగా గౌడసంఘం నాయకులు మాట్లాడుతూ పట్టణంలో భవననిర్మాణానికి కేటాయించినస్థలంలో భవనం నిర్మించాలని, పట్టణంలో సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహాన్ని ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించామన్నారు. మంత్రి సూచన మేరకు నాయకులు కలెక్టర్‌ను కలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య భవన నిర్మాణానికి, విగ్రహం ఏర్పాటుకు ఆర్‌డిఓను కలవాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసినవారిలో గౌడసంఘం తాలుకా అధ్యక్షులు మాణిక్ ప్రభుగౌడ్, నాయకులు వి.ప్రభుగౌడ్, ఈ.విఠల్‌గౌడ్, మాణెయ్యగౌడ్, అశోక్‌గౌడ్, లక్ష్మయ్యగౌడ్, రంగయ్యగౌడ్, అంజయ్యగౌడ్, అనురాధ తదితరులు ఉన్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు

-జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

కొమురవెల్లి, జూలై 14, ప్రభాతవార్త:
ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. సోమవారం జిల్లాకలెక్టరేట్‌లో దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ పట్లోళ్ల విజయలక్ష్మీతోపాటు కొమురవెల్లి మల్లికార్జునస్వామి, నాచారం లక్ష్మీనరసింహస్వామి దేవాలయాల అర్చకులు ఆమెను కలిసి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ దేవాలయాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలను సమకూర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మల్లికార్జునస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, స్థానాచార్యులు మల్లయ్యస్వామి, అర్చకులు మనోహర్, బసవేశ్వర్, తిగుల గోపికృష్ణ తదితరులు ఉన్నారు.

దీన్‌దయాల్ ఆజీవిక యోజన ద్వారా యువతకు ఉపాధి

-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

సంగారెడ్డి మున్సిపాలిటీ, జూలై 14, ప్రభాతవార్త:
కేంద్రప్రభుత్వం, పట్టణప్రాంత నిరుద్యోగయువత ఉపాధికోసం ప్రారంభించిన దీన్‌దయాల్ ఆజీవిక యోజన ద్వారా యువతకు విస్తృతస్థాయిలో ఉపాధికల్పించేలా చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. యువత స్వయం ఉపాధికోసం ఉద్దేశించిన ప్రధానమంత్రి దీన్‌దయాల్ ఆజీవిక యోజన కార్యక్రమంపై సంగారెడ్డిమున్సిపాలిటీలో యువతకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈపథకంద్వారా మున్సిపాలిటీలోపనిచేసే కార్మికులు డొమెస్టిక్ వర్కర్లు వేస్టుమేనేజ్మెంట్ వర్కర్లకు భారతప్రభుత్వం ప్రత్యేకంగా ఈపథకం ప్రారంభించింది అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో మెప్మా మున్సిపల్ అధికారులు సయుక్తంగా స్వయంసహాయక సంఘాల సభ్యులతో సమన్వయం చేసి పట్టణంలోని రవాణాకార్మికులు, నిర్మాణకార్మికులు, గృహకార్మికులు, వ్యర్థపదార్థాల నిర్వాహకులు, సంరక్షణ కార్మికులకు ఈపథకంద్వారా బ్యాంకుకు సంబంధించిన రుణాలు సకాలంలో అందించాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులనుగుర్తించి వెంటనే గ్రౌండింగ్‌పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలునాటే కార్యక్రమం ప్రారంభమైందన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండలాలవారీగా మండలసమాఖ్య సమీక్షనిర్వహించి వనమహోత్సవం కార్యక్రమం విజయ వంతం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు విధిగా వసతిగృహాలను తనిఖీచేయాలన్నారు. ఈనెల 14నుండి 18వరకు అన్నిమండలాలలో స్వయంసహాయకసంఘాల గ్రూప్ మహిళలతో ఇందిరామహిళాశక్తి సంబరాలు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమం విజయవంతం కోసం గ్రామీణాభివృద్ధిసంస్థ పంచాయతీరాజ్ అధికారులు కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, డిఆర్‌ఓ పద్మజరాణి, సంబంధితశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భూభారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

భూభారతి రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

చిలిపిచెడ్, జూలై 14, ప్రభాతవార్త:
భూభారతి పైలెట్‌ప్రాజెక్టు కింద మండలంలోని గ్రామాల్లో రెవెన్యూసదస్సుల ద్వారా సేకరించిన దరఖాస్తులను పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేదిశగా కృషిచేయాలి అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్, డిప్యూటీ తహసీల్దార్ సింధుజ, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

రైతులకు ఎరువులు,యూరియా బస్తాలను అందుబాటులో ఉంచాం... నిరంతర విద్యుత్ సరఫరా...

జిల్లావ్యాప్తంగా రైతులకు సమృద్ధిగా 4,500 మెట్రిక్‌టన్నుల యూరియా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. చిలిపిచెడ్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆయన పరిశీలించారు. సోమవారం కలెక్టర్ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించారు. ధరల పట్టికలను పరిశీలించారు. రైతులను విత్తనధరలపై అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండెంట్ ఆధారంగా అవసరానికితగ్గట్టుగా ప్రభుత్వం ఎరువులు, పురుగుమందులు సరఫరాచేస్తుందని చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఎరువులు, పురుగుమందుల కొరత ఎక్కడా లేదన్నారు. యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. రైతులందరికీ నాణ్యమైన విద్యుత్‌సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినపక్షంలో సమస్యను పరిష్కరిస్తూ కొత్తసమస్యలు పునరావృతంకాకుండా చర్యలుచేపట్టామన్నారు. వానాకాలంలో పంటలకు ఎటువంటి ఇబ్బందులులేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులందరికీ రైతుభరోసా నిధులు జమచేయడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం పంటలను జిల్లాలో సమృద్ధిగా పండించుకుని రైతుకుటుంబాలు ఆర్థిక అభివృద్ధిచెందాలని ఈసందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజశేఖర్‌గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పర్యటనను విజయవంతం చేయాలి

-మెదక్ ఎంపి రఘునందన్‌రావు

సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎంపి రఘునందన్‌రావు

నర్సాపూర్, జూలై 14, ప్రభాతవార్త:
ఈనెల 18న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు మెదక్‌జిల్లా పర్యటననిమిత్తం వస్తున్న సందర్భంగా ఈపర్యటనను జిల్లా బిజెపి నాయకులంతా కలిసి విజయవంతం చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని మెదక్ ఎంపి క్యాంపు కార్యాలయంలో సోమవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ఆధ్వర్యంలో జిల్లాబిజెపినాయకులతో సన్నాహకసమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 18వతేదీన తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు జిల్లాపర్యటన సందర్భంగా మెదక్‌జిల్లానాయకులతో సన్నాహకసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశంలో ఎంపి మాధవనేని రఘునందన్‌రావు మాట్లాడుతూ అధ్యక్షులు రామచందర్రావు జిల్లా పర్యటనను జిల్లా నాయకులంతా కలిసి భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపి రఘునందన్‌రావు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మెదక్‌జిల్లా బిజెపిపార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, రాష్ట్రనాయకులు పెద్ద రమేష్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్ఎల్ఎన్‌రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, జిల్లా సీనియర్‌నాయకులు నారాయణ రెడ్డి, వెలమకన్య రాజేందర్, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధానకార్యదర్శి రాములునాయక్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్, జిల్లా కార్యవర్గసభ్యులు బాదె బాలరాజు, మెదక్ పట్టణ అధ్యక్షులు ప్రసాద్, పట్టణ ప్రధానకార్యదర్శి సంఘసాని రాజు, బోర్‌వెల్ రామ్‌రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి

-గ్రూపులకు తావులేకుండా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి
-అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి
-గజ్వేల్ నియోజకవర్గ సమీక్షాసమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

గజ్వేల్, జూలై 14 (ప్రభాతవార్త):
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఉమ్మడి మెదక్‌జిల్లా కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత నిర్మాణంపై పిసిసి జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్‌జిల్లా డిసిసి అధ్యక్షులు, పార్లమెంట్ ఇంచార్జిలు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జనరల్ సెక్రెటరీలు, అబ్జర్వర్లతో పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నేతలు, మండల అధ్యక్షుల రేసులో ఉన్న ఆశావహులు, జిల్లా కార్యవర్గం ఆశావహులు, అనుబంధసంఘాల ఆశావహులతో మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశంచేశారు. ఎఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షినటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాలతో ఈనెల 15 లోపు సంస్థాగత నిర్మాణం పూర్తిచేసేలా తుదికసరత్తు నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుల నుండి వార్డు, బ్లాక్ అధ్యక్షులు, మండలశాఖ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గం, అనుబంధ సంఘాల నియామకం పూర్తిచేసేలా ముఖ్య నేతలతో కలిసి దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్‌లు ఇచ్చిన షార్ట్‌లిస్ట్ పై కసరత్తు పూర్తిచేసి పిసిసి, ఎఐసిసి ఇంచార్జ్‌లకు పంపించనున్నారు. మండలస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నామినేటెడ్ పోస్టులు త్వరలోనే పూర్తి అయ్యేలా కసరత్తు జరుగుతుందని పార్టీకోసం పనిచేసిన వారందరికీ అవకాశాలు వస్తాయని వెల్లడించారు. నామినేటెడ్ పోస్టుల్లో భాగంగా చాలా మండలాల్లో మార్కెట్‌కమిటీలు, పట్టణ అభివృద్ధి కమిటీలు, దేవాలయ కమిటీలు, తదితర పెండింగ్‌లో ఉన్న వాటిపై ఈనెలాఖరు లోపు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామగ్రామాన కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించేలా నేతలు కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వం చారిత్రాత్మకంగా తీసుకున్న నిర్ణయం బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలుచేస్తామని చెప్పిందని దీని ద్వారా కొత్త నాయకత్వానికి కూడా అవకాశాలు వస్తాయని వెల్లడించారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలకోసం ఇప్పటి నుండే పనిచేయాలని ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే ఎన్నోపథకాలు అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసినట్లు స్పష్టంచేశారు. పార్టీకార్యకర్తలు,నాయకులు ఐక్యంగా ఉంటూ పార్టీ బలోపేతంకోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్‌పార్టీలో గ్రూపులు,వర్గాలు పక్కనబెట్టి పార్టీసూచించిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. నియోజకవర్గానికి 3వేల ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికి అర్హులైన 2938మంది లబ్దిదారు లకు మంజూరుపత్రాలను అందజేసినట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో గ్రూపులను ప్రోత్సహిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతుభరోసా కింద గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.9వేలకోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10లక్షలకు పెంచగా సిఎం రిలీఫ్‌ఫండ్ కింద జిల్లాకు రూ.900కోట్లు అందజేసినట్లు స్పష్టంచేశారు. గ్రామీణపేదల ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీబలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్‌పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, నియోజకవర్గ ప్రచారకమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, ఎఎంసిచైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయమోహన్, వైస్‌చైర్మన్లు సర్దార్‌ఖాన్, పరశురాం, ప్రభాకర్‌గుప్త, ఆయా మండలాల బాధ్యులు రవీందర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, కనకయ్య, లింగారావు, సుఖేందర్‌రెడ్డి, అంజి యాదవ్, ఊడెం సారికశ్రీనివాస్‌రెడ్డి ఆంజనేయులుగౌడ్, పార్లమెంట్ ఇంచార్జ్ ఉపాధ్యక్షులు బండి రమేష్, నవాబ్ ముజాహిద్‌ఆలంఖాన్, జనరల్ సెక్రెటరీలు జగదీశ్వర్‌గౌడ్, ధరాసింగ్, ఉప్పల్ శ్రీనివాస్‌గుప్త, నందిమల్ల యాదయ్య, చనగాని దయాకర్, అసదుద్దీన్, అబ్జర్వర్లు మెట్టు సాయికుమార్, పవన్ మల్లాది పాల్గొన్నారు.

కేంద్ర బృందానికి క్షేత్రస్థాయి వివరాలు అందించాలి

-ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి
-జిల్లా కలెక్టర్ హైమావతి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
జిల్లా పరిశీలనకు వచ్చిన కేంద్రబృందానికి అందుబాటులో ఉండి వివరాలను క్షేత్రస్థాయిలో అందించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన పథకాల పరిశీలనకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జోసెఫ్, వినోద్‌ల నేతృత్వంలో జిల్లాకువచ్చిన బృందసభ్యులు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ హైమావతితో సమావేశం అయి జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాల్సిన వివిధపనులపై చర్చించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ పంపించిన బృందం ఈనెల 14నుంచి 24వరకు జిల్లాలోని బెజ్జంకి, అక్కన్నపేట, కొమురవెల్లి మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంఎన్ఆర్ఇజిఎస్, ఫించన్లు, వాటర్‌షెడ్, గ్రామీణ సడక్‌యోజన, పిఎం ఆవాస్‌యోజన, గ్రామపంచాయతీలు, ఆర్సేటి తదితర 12రకాల పథకాల అమలను క్షేత్రస్థాయిలోపరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ గ్రామీణభివృద్ధిశాఖకు అందజేస్తారని ఆయామండలాల్లోని ఎంపిడివోలు, ఎంపివోలు, ఎపిఎంలు, ఎపివోలు సంబంధిత ఇతర అధికారులు అందుబాటులో ఉండి జిల్లాలో అమలవుతున్న సంబంధిత పథకాలను క్షేత్రస్థాయిలో చూపించి వివరాలను అందించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ అర్య, పంచాయతీరాజ్ ఈఈలు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరించిన కలెక్టర్...

ప్రజావాణిలో అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాకలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమాఅగ్రవాల్, అబ్దుల్‌హమీద్‌లతో కలిసి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలో 253అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు.కార్యక్రమంలోడిఆర్‌ఓ నాగరాజమ్మ, కలెక్టర్ ఎవో అబ్దుల్‌రెహమాన్, వివిధశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పారిశుధ్యం అస్తవ్యస్తం..

-కంపుకొడుతున్న గ్రామాలు..పట్టించుకోని కార్యదర్శులు..
-పత్తాలేని మండల ప్రత్యేకాధికారులు..

టేక్మాల్ మండలంలో పారిశుధ్య కార్యక్రమాలు లేక చెత్తాచెదరాలతో నిండిన దృశ్యాలు

టేక్మాల్, జూలై 14, ప్రభాతవార్త:
సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ఆబాధ్యతలను పంచాయతీ కార్యదర్శులకు అప్పగిచ్చింది. ఆ అభివృద్ధిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకుగాను ప్రత్యేకాధికారులకు ప్రభుత్వం అధికార యంత్రాగాన్ని నియమించింది. కాగా, పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పట్టణాల్లోనఉంటూ గ్రామాల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేది కాదనలేని నిజం. ఇది టేక్మాల్ మండల ప్రత్యేకాధికారిగా కొనసాగుతున్న జిల్లాపంచాయతీ అధికారి యాదయ్య మండలంలోనే ఇలా ఉంటే మిగతా మండలాల పరిస్థితి ఏంటన్న విమర్శలు వస్తున్నాయి. టేక్మాల్‌మండల పరిధిలో 29గ్రామ పంచాయతీలున్నాయి. 24 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులున్నారు. ఆ ఇంచార్జ్ గ్రామాలకు వెళ్లేది ఎప్పుడు, ఆ గ్రామాల సమస్యలను పరిష్కరించేది ఎప్పుడని ప్రశ్నిస్తున్నారు. టేక్మాల్ మండలపరిధిలోని కొన్ని గ్రామాలను సోమవారం వార్త సందర్శించి కెమేరాలో అపరిశుభ్రతగల దృశ్యాలను తీసుకుంది. అచ్చన్నపల్లి, సర్మాన్‌కుంట, ఎల్లంపల్లి, ఎలకుర్తి, సంగ్యాతండ, చంద్రుతండ, టేక్మాల్, గ్రామాలను పరిశీలిస్తే ఆపరిశుభ్రత కల్గిన రోడ్లు, వీధులు కంపుకొడుతున్న మురికి కాల్వలు, అంటూ ఆ గ్రామాల ప్రజలఆవేదనలు వెలుగులోకివచ్చాయి. మండలంలోని దాదాపు అన్నిగ్రామాల్లోనఅధికారుల పర్యవేక్షణ కరువై పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. మండలంలోని గ్రామాల్లోన తీయాల్సిన చెత్తాచెదారాలను వారాల తరబడి తీయకపోవడంతో గ్రామాలన్నీ కంపు కొడుతున్నాయని, దోమలు వీపరీతంగా పెరిగి రాత్రిళ్లు నిద్ర పట్టడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ఎందుకని సంబంధిత కార్యదర్శులను ప్రశ్నిస్తే బిల్లులు రావడం లేదన్నారు. దీంతో గ్రామాల్లోని వీధుల్లోనచెత్తాచెదరాలు ఎక్కడిక్కడే దర్శనమిస్తూ కంపుకొడుతూ దోమలు విహారం చేస్తున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శులు పట్నాల్లోనమకాంపెట్టి పల్లె సమస్యలను, ప్రజల అవసరాన్ని పక్కనబెట్టి నిర్లక్ష్యపు విధులు నిర్వర్తిస్తున్నా పట్టించుకున్ననాథుడే లేరు. పట్టించుకోవాల్సిన ప్రత్యేకాధికారులు సంతకాలకే పరిమితమయ్యారన్నది కాదనలేని నిజం. ఇటీవల జిల్లా కలెక్టర్ గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉండాలనిసూచించినా, కార్యదర్శులు నిర్లక్ష్యంవీడలేదంటే వారు ఏమేరకు విధులు నిర్వర్తిస్తున్నారో ఇట్టే అర్థంచేసుకోవచ్చు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇకనైనా అధికారులు గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్య కార్యక్ర మాలు చేపడతారా, లేదా అనేది మాత్రం జిల్లా కలెక్టర్ ఆదేశాలపైనే ఆధారపడి ఉంది.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

-నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, జూలై 14, ప్రభాతవార్త:
మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ లక్ష్యమని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవ రెడ్డి అన్నారు. ఇందిరామహిళాశక్తి విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ మహిళాసాధికారత కోసం ఎంతదూరమైనా వెళ్తాం, ఎన్ని ఆర్థికఇబ్బందులు ఉన్నా, మహిళలకు సహాయంచేస్తాం అన్నారు. మహిళాసంఘాలకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కేటాయింపుపై దృష్టి సారించాం. మహిళాసాధికారతకోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు ఉంటుందని ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నది కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని వారు అన్నారు. ఈకార్యక్రమంలో వారితోపాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి గిరిజ శేట్కర్, మున్సిపల్ మాజీచైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ దారం శంకర్‌సేట్, తాహెర్ మండల అధ్యక్షులు, వివేకానంద కౌన్సిలర్, పండరీరెడ్డి మాజీ ఎంపిటిసి, స్వయం సహాయక సంఘం సభ్యులు, ఐకెపి వివోలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

2508 కొత్త రేషన్ కార్డులు

-ఆర్డీవో మహిపాల్ రెడ్డి

నర్సాపూర్, జూలై 14, ప్రభాతవార్త:
నర్సాపూర్ నియోజకవర్గానికి కొత్తగా 2508 రేషన్ కార్డులు మంజూరయ్యాయని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ అన్నిమండలాల్లో కలిపి మొత్తం 2508 కొత్త రేషన్ కార్డులు అప్రూవలై వచ్చాయని తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గంలోని నర్సాపూర్ మండలానికి 354 కొత్త రేషన్ కార్డులు మంజూరుకాగా కౌడిపల్లిమండలానికి 615, కొల్చారంమండలానికి 384, మాసాయిపేట మండలానికి 249, శివంపేట మండలానికి 428, వెల్దుర్తి మండలానికి 385 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా, చిలిపిచేడుమండలానికి 93 కొత్త రేషన్లు మంజూరు అయ్యాయని ఆర్డీవో మహిపాల్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి మంజూరైన లబ్దిదారులకు ఈ కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆర్డీవో మహిపాల్‌రెడ్డి తెలిపారు.



ఘటాల ఊరేగింపులో పాల్గొన్న రాకేష్ తివారి తదితరులు

జగదాంబ ఆలయంలో వైభవంగా బోనాల ఉత్సవాలు

చార్మినార్, జూలై 14 ప్రభాతవార్త : పాతబస్తీ సుల్తాన్‌షాహీలోని శ్రీ జగదాంబ ఆలయంలో అత్యంత వైభవంగా బోనాల జాతర ఉత్సవాలను నిర్వహించనున్నామని ఆలయం కమిటీ చైర్మన్ రాకేష్ తివారి తెలిపారు. పాతబస్తీలో ఆదివారం రాత్రి జరిగిన సామూహిక ఘటాల స్థాపన ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ తివారి మాట్లాడుతూ మందిరంలో ఈ నెల 20 వ తేదీన అమ్మ వారికి అభిషేకం, పూజ, అమ్మ వారికి బోనం సమర్పణ, 21వ తేదీన అమ్మ వారి ఘటం ఊరేగింపు తదితర కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలియజేశారు.

నేడు భాగ్యలక్ష్మీ అమ్మవారికి బంగారు బోనం సమర్పణ

చార్మినార్, జూలై 14 ప్రభాతవార్త : ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా ఈ నెల 15వ తేదీ మంగళవారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మవారికి బంగారు బోనాన్ని సమర్పించనున్నట్లు శ్రీభాగ్యనగర్ మహంకాళి బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ జి.రాఘవేందర్ తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం నుంచి బయలు దేరి సప్త మాతృకలకు సప్త బంగారు బోనం సమర్పణలో భాగంగా 11 గంటలకు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మ వారికి బంగారు బోనాన్ని సమర్పించనున్నట్లు ఆయన తెలియజేశారు.

మోతుకూరి రాంచందర్‌కు 'ఎక్స్‌లెన్సి ఇన్ లీడర్‌షిప్ అవార్డు'

మోతుకూరి రాంచందర్‌కు అవార్డు ప్రదానం చేస్తున్న ప్రసన్న హరికృష్ణ

సైఫాబాద్, జూలై 14 ప్రభాతవార్త: తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ చేసిన విశేషమైన సేవలకు మైండ్ సపోర్ట్ హిప్నోసిస్ కౌన్సిలింగ్ సంస్థ 'ఎక్స్‌లెన్సి ఇన్ లీడర్‌షిప్ అవార్డు'ను ప్రకటించింది. ఈ మేరకు సోమవారం నాడిక్కడ ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆయనకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను చైతన్య పరుస్తూ స్వయం ఉపాధి కల్పిస్తున్న మైండ్ సపోర్ట్ సంస్థకు, సంస్థ డైరెక్టర్ శశికిరణ్‌కు తమ ప్రోత్సహం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. డాక్టర్ మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ మానసిక రుగ్మతలను తొలగించడంలో అందరుకలిసి కృషిచేయాలని, సమాజంలో మారుతున్న మానసిక అవసరాలకు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలు చేయడం అత్యవసరమన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవచూపాలి

డిప్యూటీ కమిషనర్ శశిరేఖను కలిసిన ఫ్రెండ్స్ కాలనీ సభ్యులు

శేరిలింగంపల్లి, జూలై 14 ప్రభాతవార్త : ఫ్రెండ్స్ కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవచూపాలని ఫ్రెండ్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు దుప్పెల్లి వెంకటేశం ముదిరాజ్ కోరారు. చందానగర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్‌గా నూతనంగా పదవీబాద్యతలు స్వీకరించిన శశిరేఖను కాలనీ అధ్యక్షులు వెంకటేశం ముదిరాజ్; ప్రధాన కార్యదర్శి డబ్బీరు నవీన్ పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటి కమిషనర్‌ను సత్కరించిన అనంతరం ఫ్రెండ్స్ కాలనీలో నెలకున్న సమస్యలను వివరించారు. అందుకు డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించనట్లు కాలనీ అధ్యక్ష,కార్యదర్శులు తెలిపారు.

విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలంటే క్రమశిక్షణ అవసరం

మాట్లాడుతున్న ప్రొ. శ్రీనివాసమూర్తి

చిక్కడపల్లి, జూలై 14 ప్రభాతవార్త: విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలంటే క్రమశిక్షణతో పాటు నిరంతర అధ్యయనం అవసరం అని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్(ఐపీఈ) డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసమూర్తి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి డా.బి.ఆర్. అంబేద్కర్ అటానమస్ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీలో చేరిన విద్యార్థులకు "ఓరియెంటేషన్" అంశంపై అవగాహనా సదస్సు జెరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొ. శ్రీనివాసమూర్తి హాజరై ప్రసంగించారు. విద్యార్థినీ విద్యార్థులు ఫ్యాకల్టీ, మోలిక సదుపాయాలు సక్రమంగా ఉపయోగించుకొని విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ పీవీ. రమణకుమారు, సీఈవో ప్రొఫెసర్ లింబాద్రి, డైరెక్టర్ ఇవాల్యూయేషన్ ప్రొఫెసర్ యదగిరి, డైరెక్టర్ ప్రో. విష్ణుప్రియ, ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట శేఖర్ పాల్గొని విద్యాదులను ఉద్దేశించి ప్రసంగించారు. 1973 సంవత్సరంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి ఎంతో దూరదృష్టితో బడుగు, బలహీన వర్గాల కోసం అప్పటి భరత రాష్ట్రపతి వి. వి.గిరి చేతుల మీదగా ప్రారంభమైన చిన్న సంస్థ అంచెల్లంచలుగా వివిధ కోర్సులతో పాటు ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి యూనిట్లతో ఏ విధంగా అభివృధి చేరుకున్నదో వివరించారు. ఇక్కడ విద్యాభ్యాసం చేసిన విద్యార్థులలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పబ్లిక్ సర్వీస్ కమిసన్ చైర్మన్ బుర్ర వెంకటేశం వంటి ప్రముఖులు గొప్పగా చదివి ఎదిగారని తెలిపారు.

కోట శ్రీనివాసరావు మృతికి టిడిపి నేతల సంతాపం

ముషీరాబాద్, జూలై 14, ప్రభాతవార్త: కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ టీడీపీ నేతలు సంతాపం తెలిపారు. ఈమేరకు టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఒక ప్రకటన విడుదల చేస్తూ కోట శ్రీనివాసరావు మృతి చలనచిత్ర రంగానికి తీరని లోటని అన్నారు. నాలుగు దశాబ్దాల పాటు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో దాదాపు 750కి పైగా సినిమాలలో నటించి, విలక్షణ నటుడిగా తనదంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని గుర్తుచేశారు. అదేవిధంగా సోమవారం తెల్లవారుఝామున సీనియర్ సినీనటి బి.సరోజ మృతి చెందటం విచారకరమన్నారు. తెలుగు, కన్నడ, తమిళ భాషలలో దాదాపు 200 పైగా చిత్రాలలో నటించిన ఆమె తెలుగులో ఎన్టీఆర్‌తో అనేక సినిమాల్లో నటించారని గుర్తుచేశారు. ఒకేసారి తెలుగుచలన చిత్ర నటులు ఇద్దరిని కోల్పోవటం బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు టిడిపి తరఫున ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామన్నారు.

17 నుంచి "ఎఐ భారత్ మహోత్సవం"

హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త: దేశంలో శరవేగంగా విస్తరిస్తున్న ఎఐ టెక్నాలజీ పట్ల యువతలో అవగాహన కలిగించేందుకు హైదరాబాద్‌లో ఈనెల 17 నుంచి మూడు రోజులపాటు ఎఐ భారత్ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సమావేశాల చైర్మన్ డాక్టర్ సివి మహేష్ కుమార్ తెలిపారు. 17వ తేదీ కేంద్రీయ హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో, 18న డ్రాప్‌అవుట్ స్టార్టప్ కేంద్రం గచ్చిబౌలిలో, 19న మేడ్చల్ సిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఎఐ భారత్ మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడించారు. ఆధునిక భారతావనికి ఎఐ టెక్నాలజీ ఒక ఆయువు పట్టు అని, భవిష్యత్‌లో ఎఐ టెక్నాలజీ అన్ని రంగాలకు వ్యాపిస్తుందన్నారు. ఈ మూడు రోజుల సదస్సులో ప్రముఖులు చాలా మంది పాల్గొని ఎఐ అద్భుతాల గురించి వివరిస్తారని ఆయన చెప్పారు. డిఆర్డివో పూర్వ చైర్మన్ డా. జి. సతీష్ రెడ్డి, సిబిఐ పూర్వ జాయింట్ డైరెక్టర్ జె.డి.లక్ష్మీనారాయణ, ఫ్యూచురా ఎండి డెరిక్‌జోన్, భారత మహిళా టీమ్ క్రికెటర్ అనుషారెడ్డి పాల్గొనున్నారు. త్వరలో కర్నూలు, తిరుపతి, విశాఖపట్నంలో ఈఉత్సవాలు నిర్వహిస్తామని, దుబాయ్‌లో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తామని డాక్టర్ సివి మహేష్ కుమార్ వివరించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మహేష్‌కుమార్, రాజన్, శిరీష, రఘు, అభినవ్ తదితరులు

పెంటాగ్రామ్ చైర్మన్ శాస్త్రవేత్త డా ఇ.జి.రాజన్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఎఐ టెక్నాలజీ ఏ విధంగా ఉపయుక్తంకానున్నదో అవగాహన కలిగించడమే లక్ష్యంగా ఈ సమావేశాలు జరుగుతాయని చెప్పారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 12 గంటలకు జోష్ పేరిట ప్రతిఒక్కరు వారి వారి స్థానాల్లో లేచి నిలబడి జాతీయ గీతం ఆలపించాలనే లక్ష్యంతో ఈ ఎఐ సమావేశాల్లో యువతను జాగృతం చేయనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎఐ భారత్ ఉత్సవాల లోగోను, జోష్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ శిరీష, రఘు బొడ్డు, అభినవ్ చామకూర, కనుప్రియ, ఎ.ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కోలేటి దామోదర్‌గుప్త తదితరులు

శతాధిక రచయిత కొవ్వలి లక్ష్మీనరసింహరావు

-పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త

చిక్కడపల్లి, జూలై 14 ప్రభాతవార్త: తెలుగు సాహిత్యంలో వేయి పైగా రచనలు చేసిన వారు ఒక్క క్రొవ్వలి లక్ష్మీ నరసింహ రావు మాత్రమే అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా కొవ్వలి లక్ష్మీ నరసింహ రావు యాది లో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోలేటి దామోదర్ గుప్త మాట్లాడుతూ తెలుగు నవలా కథా సాహిత్యం లో తొలి రోజుల్లో క్రొవ్వలి అపరాధ పరిశోధక కథలను రాసి తనే ప్రచురణ చేసి అతి తక్కువ ధరకు అమ్మే వారు అని తెలిపారు. మధ్యతరగతి స్త్రీలకు పుస్తకాలు చదవడం నేర్పిన గొప్ప రచయిత కొవ్వలి లక్ష్మీ నరసింహరావు అని, వారికి ఆమోదకరంగా ఉండే విధంగా రచనలు చేసి, చదివించిన వారిలో ప్రథముడు అని అన్నారు. బస్తీ బుల్లోడు, నీవే నా భార్య, వేగబాండ్ ప్రిన్స్, కరోడా, నీలో నేనునాలో నీవు, రౌడీ రంగన్న, హలో సార్, ఇడియట్, ఛాలెంజ్, సవాల్, పైలా పచ్చీస్, లవ్ మేకింగ్, బడా చోర్, కిడ్‌నాప్, చస్తావ్ పారిపో, సీక్రెట్ లవర్, డార్లింగ్ డాలీ వంటివి ఎన్నో నవలలు రాశారన్నారు. ఆయన తెలుగు సాహిత్యం వ్యాప్తి కి ప్రజల్లో పనాశక్తి పెంచేందుకు విశేష కృషి చేసిన సాహితీ భీష్ముడు అని చెప్పారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షత వహించిన సభలో జర్నలిస్ట్ జయ సూర్య, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ గాయని సీత పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయవద్దు

ఎఐఆర్ఆర్‌బిఈఎ సెక్రటరీ జనరల్ వెంకటేశ్వరరెడ్డి

చిక్కడపల్లి జూలై 14 ప్రభాతవార్త: గ్రామీణ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయవద్దని ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఆర్ ఆర్‌బిఈఏ) సెక్రటరీ జనరల్ ఎస్. వెంకటేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. వెంకటేశ్వర రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామీణ బ్యాంకులో గ్రామీణ ప్రాంతంలో విశిష్ట సేవలు అందిస్తున్నాయని, ప్రగతికరణ చేయడంతో గ్రామీణ ప్రాంతంలో ప్రజలు రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. 1975లో గ్రామీణ బ్యాంక్ స్థాపించడం జరిగిందని, అప్పుడు కనీసం సర్వీసు రూల్స్ కూడా లేవని తెలిపారు, దీనికోసం ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని గుర్తు చేశారు. నేడున్న సదుపాయాల కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేయాల్సిన వచ్చిందన్నారు. గ్రామీణ బ్యాంకులను ముమ్మాటిగా ప్రకటికరణ చేయరాదని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి జి బి ఆర్ ఎస్ ఏ ప్రధాన కార్యదర్శి డి.కె.గోపాల్ రావు, ఏపీజీవీబీఏ జనరల్ సెక్రటరీకె వెంకట్ రెడ్డి లు నివేదిక అందించారు. ఏపీ టి ఆర్ ఆర్ బి ఈ అధ్యక్షుడు.బి.రవికాంత్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలోఎన్ ఎఫ్ ఆర్ ఆర్ ఆర్ బి ఎస్‌మాజీ ప్రధాన కార్యదర్శి గణపతి హెగ్డేటి జి బి ఆర్ ఎ అధ్యక్షుడు బి.రాజారావు,ఏపీజీవీబీ పిఏఅధ్యక్షుడు కట్టా ప్రసాద్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జిఎం చంద్రశేఖర్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని మహిళ మృతి

సికింద్రాబాద్, జూలై 14 ప్రభాతవార్త: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 35 సంవత్సరాల గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 28న గాంధీ ఆస్పత్రి వెనకాల గల సల్ప్ హాస్పిటల్ లేన్‌లో రాత్రి పదకొండు గంటల సమయంలో గుర్తు తెలియని మహిళ సృహతప్పి పడి ఉండగా చిలకలగూడ మహిళా హోంగార్డు జె. అన్నపూర్ణ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు గాంధీ ఆస్పత్రిలో చేర్చారు. కాగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచింది. మృతురాలి ఒంటిపై ఆకుపచ్చ, నీలిరంగు షర్ట్, సాధారణ వస్త్రం కట్టుకొని ఉంది. మృతిరాలికి చెందిన వారు ఎవరైనా ఉంటే చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

రబ్బర్ స్పీడ్‌బ్రేకర్స్‌ను పరిశీలిస్తున్న పాశం సాయికృష్ణయాదవ్

కేంద్ర మంత్రి నిధులతో 'రబ్బర్ స్పీడ్‌బ్రేకర్స్' ఏర్పాటు

చిక్కడపల్లి, జూలై 14 ప్రభాతవార్త: అడిక్‌మెట్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో స్థానిక బిజెపి నేత సిహెచ్.విశ్వనాథ్‌శాస్త్రి చేసిన సిఫార్సు మేరకు కేంద్ర బొగ్గుగనుల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి 'రబ్బర్ స్పీడ్ బ్రేకర్స్' నిర్మాణం కోసం నిధులను మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయడం జరిగిందని బిజెపి డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ వివరించారు. సోమవారం డివిజన్‌లోని రబ్బర్ స్పీడ్‌బ్రేకర్స్ ఏర్పాటు చేస్తున్న నాగమయ్య కుంట, బయోలాజికల్ ఈ లిమిటెడ్ రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. వీటి ఏర్పాటు చేయడం వల్ల కొత్తమేరకు రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు వాహనాల వేగాన్ని తగ్గించినట్లవుతుందని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శు కె.రాజ్‌కుమార్, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

-డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ సుమన్

చిక్కడపల్లి, జూలై 14 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ ఆర్.సుమన్ అన్నారు. సోమవారం అశోక్‌నగర్‌లో గీతాంజలి ఉన్నత పాఠశాలలో ఆర్థిక సంవత్సరానికి నూతన విద్యార్థి నాయక బృంద ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల స్వాగతనృత్యం అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.సుమన్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడంతో పాటు సామాజిక దృక్పదం కలిగించే విధంగా సాహిత్య, సాంస్కృతిక రంగాలతో పాటు పర్యావరణ అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బ్యాడ్జీలు అందించారు.

తీన్మార్ మల్లన్నకు వైప్లస్ కేటగిరి భద్రత కల్పించాలి

హైదరాబాద్, జూలై 14,ప్రభాతవార్త: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వం తక్షణమే వై ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలని పలు మున్నూరు కాపు సంఘాలు డిమాండ్ చేసాయి. సోమవారం సోమాజిగూడలో ప్రెస్‌క్లబ్‌లో అత్యవసర సమావేశం నిర్వహించిన అనంతరం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై ఎమ్మెల్సీ కవితకు చెందిన జాగృతి కార్యకర్తలు హత్యాయత్నం చేశారని గన్మెన్ ఉండడం వల్లే రక్షించబడడం జరిగిందని తెలిపారు. ఒక మామూలు సామెత వాడినందుకు మసిపూసి మారేడు కాయ చేసి విధ్వంసం అరాచకం సృష్టించి బీసీలను బయోత్పాతం గురిచేయాలన్న కుట్రతోనే తీన్మార్ మల్లన్న పై దాడి జరిగిందని ఆరోపించారు. ఆగ్రకుల ఆధిపత్య అహంకార వైఖరికి ఇది నిదర్శనమని ఇటువంటి అహంకారపూరితమైన దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దాడి చేసిన వారిపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని జాగృతి సంస్థ ముసుగులో అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తున్నందున ఆసంస్థను నిషేధించాలని కోరారు. అలాగే కవితపై మండలి లో అనర్హత వేటు వేయాలని కోరారు. గతంలో ధర్మపురి అరవింద్ పై దాడి చేయించిన కవిత ఇది రెండోసారి మున్నూరు కాపులపై దాడి చేయించడం అని ఇకముందు ఓటుతో సమాధానం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో చామకూర రాజు, ఉగ్గే శ్రీనివాస్ పటేల్,పర్వతం, వెంకటేశ్వర్లు,పెంటయ్య, బాల శ్రీనివాస్, రేలారే గంగా, కొండపల్లి రజిత, ఎడ్ల రవి, పిఎల్ ఎన్ పటేల్, ఎర్రం సంజీవ్, ఆకుల సురేష్, కే ప్రకాష్, కరుణాకర్, శ్రీనివాస్ మహేందర్, మల్లేశం, రాములు, శ్రీనివాస్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న మున్నూరుకాపు సంఘాల నాయకులు



ప్రజావినతులను స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్, అధికారులు

వెస్ట్‌జోన్‌లో ప్రజావాణికి వినతుల వెల్లువ

శేరిలింగంపల్లి, జూలై 14 ప్రభాతవార్త : ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన పనిచేసేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని శేరిలింగంపల్లి వెస్ట్‌జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే అన్నారు. శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ వ్యాప్తంగా జరిగిన ప్రజావాణికి ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. జోనల్ కార్యాలయంతో పాటు శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్‌గూడ,పటాన్‌చెరు సర్కిళ్లలో అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కాగా మొత్తం 19 వినతులు అధికారులకు అందాయి. ఇందులో జోనల్ కార్యాలయంలో 4, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 7,యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో 3, చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 5 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక,పన్ను విభాగం, ఇంజనీరింగ్ విభాగాలకు సంబందించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా వెస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ బోర్కడే మాట్లాడుతూ. ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌తో పాటు ఆయావిభాగాల అధికారులు, ఆయా సర్కిళ్ల కమిషనర్లు పాల్గొన్నారు.

నవరస భరితం శాస్త్రీయ నృత్యాలు

నాంపల్లి, జూలై 14 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో నృత్యభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్సెస్ సంగా రెడ్డి ఆధ్వర్యంలో నృత్య ఆరంగం పేరిట జాతీయస్థాయి కళాకారులచే ప్రదర్శింపబడిన శాస్త్రీయనృత్యాలు నవరసభరితంగా సాగాయి. కోల్‌కత్తాకు చెందిన భరతనాట్య కళాకారు రాహుల్‌సిన్హా, శుబేచ్ఛ భట్టాచార్య; మణిపూరి నృత్యరీతులను ప్రతీక కర్మాకర్ మొట్టమొదటిసారిగా అద్భుతంగా ప్రదర్శించారు. ఈ నృత్యఆరంగంలో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ, త్రైలోక్య ఆర్ట్స్ అసోసియేషన్, మంత మ్యూజిక్ అండ్ డాన్స్ ఆకాడమీల నృత్య విద్యార్థినులు తమ ప్రదర్శనలతో ప్రతిభ చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, గౌరవ అతిథులు ప్రిన్సిపాల్ కృష్ణానిధి, సామాజిక కార్యకర్త డా. కూన వేణుగోపాలకృష్ణ, అధ్యాపకులు జగదీశ్వర్, కూచిపూడి నృత్యకారిణి ఇందిరా పరాశరం, నృత్యభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డాన్సెస్ గౌరవాధ్యక్షుడు డా. తల్వార్ మల్లేశం తదితరులతో కలిసి ఆయా ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారిణులను ఘనంగా సన్మానించి అభినందించారు.

బోనాల నిధులు దుర్వినియోగం

పట్టించుకోని దేవాదాయశాఖ

తార్నాక, జూలై 14 ప్రభాతవార్త : లాలాపేట రహదారిపై ఉన్న శ్రీ నల్ల పోచమ్మ దేవాలయాన్ని దేవాదాయ అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తూ ఏక పక్షంగా పనిచేస్తున్నారని కుమ్మరి ఆంజనేయులు ఆరోపించారు. దేవాదాయ కమీషనర్‌కు ఈ సమస్యపై ఫిర్యాదు చేసినా వారు తమను పట్టించుకోవడంలేదన్నారు. ఎండోమెంట్ శాఖ పరిధిలో ట్రిబ్యునల్ నందు ఈ ఆలయం పై కేసు నడుస్తున్న సందర్భంగా ఎండోమెంట్ అధికారులు బోనాల పండుగకు ఇచ్చే చెక్కును ఏ పద్ధతిపై జారీ చేస్తున్నారని ప్రశ్నించారు. కుటుంబంలో ఉన్న అందరు సభ్యులు నిర్వహించుకునే విధంగా అనుమతి ఇవ్వకుండా కేవలం ఒక వ్యక్తి నిర్వహించే విధంగా అధికారులు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక వ్యక్తి స్వార్థం కోసం దేవాలయాన్ని ఇలా చేయడం పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోనాల ఖర్చులకోసం ఇస్తున్న ఒక లక్ష 25 వేల చెక్కు దుర్వినియోగం అవుతుందని ఆరోపించారు. ఎండోమెంట్ అధికారులు అక్రమాలకు పాల్పడుతూ దేవాలయాలలో వాస్తవాలను తెలుసుకోకుండా చెక్కులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఇతర అధికారులు ఆలయాల నిర్వహణలో తమకు అన్యాయం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మరొకరి తీవ్ర గాయాలు..

దుండిగల్, జూలై 14, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చనిపోగా, మరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమడుగు గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లాకు చెదిన టి.లావణ్య, రాజుగౌడ్(30) భార్యభర్తలు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగళవారం రాజుగౌడ్ అతని స్నేహితుడు పోచయ్యతో కలిసి షాపింగ్ కోసం సికింద్రాబాద్ వెళ్లారు. వారు ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో సారెగూడెం నుండి దుండిగల్ వైపఉ మోటార్ సైకిల్ నెంబర్ టిఎస్15 ఎఫ్ఎం2796పై వస్తున్నారు. అదే సమయంలో సారెగూడెంలోని భారత్ పెట్రోల్ బంక్ దగ్గరకు చేరుకున్నప్పుడు హెచ్ఆర్26 బిసి 7830 నండర్ గల కారు డ్రైవర్ అతివేగంగా వచ్చి రాజుగౌడ్ డ్రైవ్ చేస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో రాజుగౌడ్ అక్కడికక్కడే మృతి చెందగా, పోచయ్య తీవ్రంగా గాయపడ్డాడు. పోచయ్యను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. లావణ్య ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బెట్టింగ్ భూతానికి మరో ప్రాణం బలి..

శివయ్య కరుణించయ్య

వర్షం కోసం శివలింగానికి అభిషేకం

నందిగామ జూలై 14 ప్రభాతవార్త :నందిగామ మండలం వెంకమ్మగూడ శివారులో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం వర్షం కురిపించమని అభిషేక ప్రియుడు శివయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. తాగునీటికి, సాగునీటికి మంచినీళ్లు దొరకగా అల్లాడుతున్నామని, శివయ్య కరుణించి వరుణ దేవుని వర్షాలు కురిపించమని మల్లికార్జున స్వామిని వేడుకున్నారు. మల్లికార్జున స్వామి దేవాలయ ప్రత్యేక పూజారి సోమేశ్వర్ పంతులు ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్, చేగూరు సింగల్ విండో చైర్మెన్ అశోక్, స్వాములయ్య, మోముల శేఖర్ పంతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పురాతన ఆభరాలు లభ్యం

మర్పల్లి జులై14ప్రభాతవార్త: మర్పల్లి మండలంలోని బుచన్‌పల్లి గ్రామానికి చెందినలక్ష్మిపురం జనార్దన్‌రెడ్డి ఇల్లు కట్టడానికి తన పురాతనమైన ఇల్లును శనివారంనాడుకూల్చడంతోపురాతనమైనవెండిఆభరణాలు లభ్య మైనాయి. వెండిఆభరణాలు లభ్యమైనట్టు పోలీసులకు సమాచారం అందడంతో మర్పల్లి ఎస్ఐగఫర్‌వెల్లి ఆభరణాలనుస్వాధీనం చేసుకున్నారు. వెండి ఆభరణాలు కిలోరెండువందల 30గ్రాములు ఉన్నాట్లు ఎస్ఐ తెలిపారు. వాటిని మర్పల్లి తాసిల్దార్ పురుషోత్తంకు అప్పగించినట్టు వారు తెలిపారు.

కస్తూరిబా హాస్టల్‌ఎదుటవిద్యార్థినుల ధర్నా

మర్పల్లి జలై 14 ప్రభాతవార్త : మర్పల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా బాల బాలికల వసతి గృహంలో అన్నలో పురుగులు వస్తున్నాయని మేనోప్రకారం భోజనం ఇవ్వడంలేదని ఈవార్డెన్ మాకొద్దని విద్యార్థినులు ధర్నా చేయడంతో మండల ప్రత్యేక అధికారి కృష్ణమోహన్,తాసిల్దార్ పురుషోత్తం, ఎంపి డి ఒరాజమల్లయ్య, ఎంఇఒఅంజయ్యలుకస్తూరిబా వసతిగృహాన్నిసందర్శించివిద్యార్థులసమస్యలనుఅడిగితెలుసుకున్నారు. ముందు ముందుఇలాంటివిజరుగకుండా చూసుకుంటా మని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేవిధంగాచర్యలు తీసుకుంటామని విద్యార్థులను వారు సముదాయించారు.

గ్రామాల్లో గ్రామ కమిటీలు,మండల అధ్యక్షులు

దోమ,జులై14ప్రభాతవార్త:మండలపరిదిలోనిఅన్నిగ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటిలనుఎన్నుకోవడం జరుగుతుందని దోమ మండల కాంగ్రెస పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్‌రెడ్డి అన్నారు.సోమవారం నాడు దోమ మండల పరిదిలోని మల్లేపల్లి,బట్లచందారం గ్రామాలలో గ్రామ కమిటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్‌ప్రభుత్వంఅధికారంలోకి రాగానేమహిళలకు ఉచితబస్సు ,ఉచిత కరెంట్,రైతులకు రుణమాఫీ,ఇళ్లులేని వారికి ఇందిరమ్మ ఇండ్లు,కూలీలకునగదుబదిలీరూపాయలు అందించడము జరిగిందని అన్నివర్గాల ప్రజలకుమేలుజరిగిందనితెలిపారు.ఈ సందర్భముగా మల్లేపల్లి గ్రామములోఅధ్యక్షులుగా బి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బి. రాంచంద్రయ్య, ప్రదానకార్యదర్శిగాపి.,శ్రీనివాస్,కార్యదర్శిగాటి.సంతోష్,కోశాదికారిగా డి.రామయ్య, సోషల్‌మీడియా కన్వీనర్‌గా విస్లావత్ రమేశ్, బట్లచందారం గ్రామములోఅధ్యక్షులుగాయం.వెంకట్‌రాములు,ఉపాధ్యక్షులు గాపాండునాయక్, ప్రదానకార్యదర్శిగా సూరారంరాములు,కార్యదర్శిగా వార్లవెంకటేశ్, కోశాదికారిగా గొల్లతిమ్మప్ప, సోషల్‌మీడియాకన్వీనర్‌గా నిమ్మలి చిట్టయ్య,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిఏసిఎస్ చైర్మెన్ ఆగిరాల యాదవరెడ్డి,మండల వర్కింగ్ ప్రసిడెంట్ పరిగి మార్కెట్‌కమిటి డైరెక్టర్ శాంత్‌కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, బంగ్లయాదయ్యగౌడ్,జిల్లా అధికార ప్రతినిది రమేశ్‌గౌడ్,పరిగి మార్కెట్ కమిటి డైరెక్టర్ బద్రి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

షాబాద్,జూలై 16, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీనవర్గాలకుసమ న్యాయం జరుగు తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్యఅన్నారు. సోమవారంషాబాద్ గ్రామానికి చెంచిన బీఆర్ఎస్ నేతలు 50 మంది ఎమ్మెల్యే కాలెయాదయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదనరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు దశలవారిగా అమలు చేస్తుంద న్నారు. రైతులకు రుణమాపీ, రైతుభరోసా, మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి కింద 200 యూనిట్ల విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ందన్నారు. తెలంగాణ అభివృద్ధికి సీఎం రేవెంజ్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైన్మెర్మన్ కావలి చంద్రశేఖర్,మాజీ సర్పంచులు జనార్దన్రెడ్డి, లింగం, నాయకులు బాజామియా సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్రెడ్డి, పార్టీలో చేరినవారు ఉన్నారు .

హస్నాబాద్‌లో యువకుడి ఆత్మహత్య

కొడంగల్,జులై14ప్రభాతవార్త:తల్లిదండ్రులుమందలించారని మనస్తాపంతో ఓయువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని హస్నాబాద్‌లో చోటు చేసుకుంది.ఎస్సై జీవీ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన చాకలినవీన్(23)కుటుంబవ్యవహారాలు ఏమాత్రం పట్టించు కోకుండా జల్సాగా తీరుగుతున్నావని తల్లిదండ్రులు మందలించారు.దీంతో మనస్తాపానికి గురైన నవీన్ పొలం వద్దకు వెళ్ళి చెట్టుకు ఉరివేసుకున్నాడు.సంఘటనపై మృతుడి తండ్రి బసవప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

తీన్మార్ మల్లన్నపై దాడికి పాల్పడడం సరికాదు

కొడంగల్,జులై 14ప్రభాతవార్తబిసిల రిజర్వేషన్‌లపై మాట్లాడుతూ బీసీల ఎదుగుదలకు ప్రయత్నిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడికి పాల్పడడం సరికాదని మున్నూర్‌కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య అన్నారు.సోమవారం ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హజరైన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితకు సంభందించిన కొందరు వ్యక్తులు మల్లన్నపై దాడి చేయడంతో పాటు ఆతడి న్యూస్ చానల్ కార్యాలయం ధ్వంసం చేయడం సరికాదని అన్నారు.దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో మున్నూర్ కాపు సంఘం మండల అధ్యక్షులు బాకారం చంద్రశేఖర్,ప్రధన కార్యదర్శి బాకారం మల్లయ్య,కోషాధికారి కానుకుర్తి నర్సి రెడ్డి,ఉపాధ్యక్షులు అర్గె ఓంప్రకాష్, సిరుసని శ్యాంసుందర్,బిచ్చప్ప,కానుకుర్తి రమేష్,అర్గె అనంత ప్రసాద్,బొంకూర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా ఆలయాల అభివృద్ధికి కృషి

-పచ్చని తెలంగాణ లక్ష్యంగా వన మహోత్సవం
-మంత్రి కొండ సురేఖ

పరిగి రూరల్,జులై 14, ప్రభాతవార్త: దశలవారిగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం పరిగి పట్టణంలోని శ్రీనివాస నగర్ కాలనీలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రికొండాసురేఖ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పంపొందించేలా పచ్చని మొక్కలు పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న చెట్లను కాపాడాలన్నారు. ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిగి పట్టణంలో బోనాల పండుగ ను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని,రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా హారతులు సమర్పించారు. అనంతరం పరిగి పట్టణంలోని బహార్ పేట్ ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి, బిసి కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి, ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో శ్రీ సీతారామాలయ కళ్యాణ మండపం నిర్మాణానికి మంత్రి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖమాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి కోసం దశలవారీగా కార్యాచరణ చేపడతామని ఆలయాల సౌందర్య వృద్ధి, సౌకర్యాల పెంపునకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో పరిగి నియోజకవర్గంలోని 8 ఆలయాలకు మొదటి విడతలో రూ.1.14 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ఆధ్యాత్మిక ప్రాధాన్యత ను విస్మరించి ఆలయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. గ్రామాల్లోని అనేక ఆలయాలు నిర్వహణ లేకుండా నిర్లక్ష్యంగా మిగిలిపోయాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల విశ్వాసానికి కేంద్ర బిందువైన ఆలయాల ు అభివృద్ధి చేయడం మన బాధ్యత అని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్, డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హ నుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ ఉపాధ్యక్షులు ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగడ్డ పల్లి గోపాల్, జరుపుల శ్రీనివాస్,చిన్న నర్సింలు,దండు అశోక్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్ సర్కార్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపిపి ఏం శివ శంకర్ గౌడ్

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై హర్షం నందిగామ జులై 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేలా క్యాబినెట్ ఆమోదించడం హర్షనీయమని, ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని నిలుపుకుందని ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ బీసీలకు పెద్దపీట వేయడం ఒక విప్లవాత్మక నిర్ణయం అన్నారు. ఈ చారిత్రక నిర్ణయాన్ని అమలుపరిచేందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రులు,షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి అన్న డిమాండ్ ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఎక్కువ శాతం మంది పోటీ చేసే అవకాశం కలుగుతుందని, తద్వారా ప్రజా సేవ చేసే అవకాశం దొరుకుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజాదరణ పొందడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు బురదజల్లే పనిగా పెట్టుకోవడం విడ్డూరంగాఉందన్నారు.ఈవిలేకరుల సమావేశంలో మాజీఎంపీటీసీ దేవల్లెకుమార్ గౌడ్, నర్సప్ప గూడమాజీ సర్పంచ్ కావలి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎం అంజ్జుగౌడ్, గుండాల వేణుగోపాల్, బుగ్గ శ్రవణ్, నీరటి రవీందర్, చింపేటి కృష్ణ గౌడ్, జగ్గ శేఖర్, నవపేట్ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

పాఠశాలలో చికెన్ గార్డెన్ ప్రారంభం

కొత్తూరు, ప్రభాతవార్త,జులై14 :

:పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం అందిం చాలనే లక్ష్యంతో యంగ్ ఎర్త్ లీడర్స్ స్కూల్ ఎర్త్‌క్లబ్ కార్యక్రమం కింద పాలమాకుల తెలంగాణ మోడల్ స్కూల్‌లోకిచెన్‌గార్డెన్‌ను ప్రారంబి.ంచారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో, కొండాలక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ సహకారంతోనిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌కెఎల్‌టీఎస్ హెచ్‌యూ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ దండర్ రాజిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి పాఠశాలలో ఇలాంటి గార్డెన్లు ఏర్పాటు చేస్తే విద్యార్థులు ఆరోగ్యవంతమైన ఆహారంతీసుకోవడమే కాకుండా పచ్చదనాన్ని చేర్చిన పరిసరాల్లో ఎదుగుతారని అన్నారు. సీజీఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుత ఇలాంటి పాఠశాల గార్డెన్లు విద్యార్థులలో ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను బలపరుస్తాయని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రజనీకుమారి మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ ప్రారంభంతో పాఠశాల విద్యార్థులలో పర్యావరణం, ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల అవగాహన పెరిగి, వారిలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగే దిశగా ఇదిఓచిరస్మరణీయఅడుగుగానిలుస్తుందని అన్నారు. ఎస్‌కెఎల్‌టీ ఎస్‌హెచ్‌యూ ప్రతినిధులు భగవాన్, చీనా నాయక్, మహీధర, ఎఫ్‌బీవో డైరెక్టర్ పంకజ్ రెడ్డి, కోరమండల్ ఇంటర్‌నేషనల్ వైస్ ప్రసిడెంట్ జీవీ సుబ్బారెడ్డి, కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ ప్రశాంత్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొడంగల్ రూరల్, జూలై 14 ప్రభాతవార్తః బాధిత కుటుంబానికి యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ కృష్ణంరాజు ఆర్థిక సహాయం అందించారు. కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన జుంటుపల్లి బుగ్గప్ప కుమారుడు మోహన్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన సోమవారం అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పేదలకు వరం

-కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవినాయక్..

దుద్యాల్, జులై 14,ప్రభాతవార్త:

మండలపరిధిలోనిసాగరం తండాకు చెందిన రాథోడ్ నరేష్ అనేవ్యక్తికి సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కు ను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రవి నాయక్ పంపిణీ చేశారు. రాథోడ్ నరేష్ కు రూ. 50,000, చెక్కు ు నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి ఆదేశా నుసారం పంపిణీ చేసినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆర్థిక స్తోమత లేని బాధితుల వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోపాల్ నాయక్, లాలు నాయక్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

తలకొండపల్లిజూలై 14,ప్రభాతవార్త:

తలకొండపల్లిమండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన మందపార్వతమ్మ అనారోగ్యానికి గురై మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉన్న మందపార్వతమ్మసోమవారం ఉదయం ఇంటిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమర్శించారు. అనంతరం వ్యక్తిగతంగా 2000 రూపాయలు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3000 రూపాయలు, గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్ 2000 రూపాయలు చొప్పున ఏడువేల రూపాయలు మృతురాలి కుటుంబసభ్యులకు అందజేశారు. మాజీ సర్పంచ్ గౌతంరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, గోపాల్, నాగయ్య, జంగయ్య వెంకటయ్య ,కృష్ణయ్య వీరయ్య, లక్ష్మయ్య, శ్రీను ,అంజయలున్నారు.

గట్టుఇప్పలపల్లి లో వేడి పుట్టిస్తున్న రాజకీయం

జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు

తలకొండపల్లి జూన్ 14, ప్రభాతవార్త:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోనీ గట్టు ఇప్పలపల్లి గ్రామంలో రాజకీయరంగం వేడి పుట్టిస్తుంది. గత కొంతకాలంగా గ్రామంలో కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీల నాయకులు ఎవరికి వారే ఏదో ఒక విషయంపై గత వారం పది రోజులుగా ప్రెస్ మీట్ ల పేరుతో గ్రామంలో హడావిడి నిర్వహిస్తున్నారు. తమ గ్రామానికి తమ పార్టీ నాయకులు అభివృద్ధి చేశారని, కాదు కాదు మా పార్టీ వారే అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూగట్టు ఇప్పలపల్లి గ్రామంలో రాజకీయ వేడిని పుట్టిస్తున్నారు.

గత నెల జూన్ 20న గ్రామంలోని చెత్త సేకరణ ట్రాక్టర్ కు డీజిల్ లేకపోవడంతో గ్రామంలో చెత్త సేకరణను నిలుపుదల చేశారు. దీంతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య, బి ఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి లు స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలోచెత్తసేకరణ కోసం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ మంజూరుచేసి తడిపొడి చెత్తలను సేకరించే విధానంఎ ాటించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిరక్ష ్యల్ల చేస్తుందని దానివల్ల తడి పొడి చెత్తలు గ్రామం నుంచి సేకరించకపోవడంతో వర్షాకాలంలో గ్రామ ప్రజలు ఈగలు ,దోమలకు గురై రోగాల బారిన పడే అవకాశం ఉందని ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలకు వీధులగుంట తిరుగుతూ ప్రచారం చేశారు. అనంతరం బిక్షాటన ద్వారా బి ఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి గ్రామంలో నీ ప్రైవేట్ షాపులు, వ్యక్తుల వద్ద భిక్షాటన చేసి 11,350 రూపాయలు విరాళాల ద్వారా సేకరించి గ్రామంలోని కారోబార్ నరేష్ కు సేకరించిన నగదును అందజేసి యదా విధిగా ట్రాక్టర్ నడపాలని గ్రామ కార్యదర్శి అనిత, ఎంపీడీవో శ్రీకాంత్ కు కోరారు. చెత్త సేకరణ ట్రాక్టర్కు డీజిల్ పోయించి మరుసటి రోజు నుంచి యధావిధిగా చెత్త ట్రాక్టర్ను కొనసాగింపు చేశారు. ఈ విషయం మరుసటి రోజు జూన్ 21న పలు దినపత్రికలలో వార్తలు రావడంతో ఆగ్రహించిన జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. జూన్ 23న ఇట్టి విషయం విచారణ కోసం జిల్లా పంచాయతీ అధికారి వి.సురేష్ కుమార్, ఎంపిడిఓ శ్రీకాంత్,ఏం పి, ఓ, లక్పతి నాయక్ లుగట్టు ఇప్పలపల్లి గ్రామానికి చేరుకొని విచారణ చేపట్టారు. ప్రభుత్వం పంచాయతీలకు నిధులు విడుదల చేస్తున్న ఎందుకు పనులు నిలుపుదల చేస్తున్నారని, అధికారులను గ్రామస్తులను అడిగి తెలుసుకొని ఉన్నత అధికారులకు రిపోర్ట్ అందజేశారు. ఈ రిపోర్ట్ ఆధారంగా గ్రామ కార్యదర్శి అనిత నిర్రక్షంగా వ్యవహరించి తమ విధులను సక్రమంగా నిర్వహించలేదని ఉద్దేశంతో ఈనెల 11న గట్టు ఇప్పలపల్లి గ్రామ కార్యదర్శి అనితను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. సోమవారం నాడు గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గట్టు ఇప్పలపల్లి గ్రామ కార్యదర్శి అనితను సస్పెండ్ చేసిన ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ జ్వరం జయమ్మ వెంకటయ్య, బి ఆర్ ఎస్ తలకొండపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ శిరీష కృష్ణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎదుల రాజు, నాయకులు కానుగుల జంగయ్య శరత్చంద్ర శర్మ కొండల్ కృష్ణయ్య మల్లేష్ యాదయ్య నరసింహ పురుషోత్తం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలి

కడ్తాల్,జూలై 14,పభాతవార్త: ఓటర్‌నమోదుప్రక్రియను వేగవంతం చేయాలి. కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో రైతు వేదికలో బూతు లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం పట్ల ఓటర్లు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారని తెలిపారు. బూతులెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయడంతోపాటు మృతి చెందిన వారి పేర్లను విధిగా తొలగించాలని అన్నారు. ఓటర్ నమోదులోబిఎల్ఓలునిర్లక్ష్యంచేయకూడదనిఓటర్‌జాబితానుపకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. తహసిల్దార్ ముంతాజ్ బేగం, రెవెన్యూ అధికారు, బిఎల్ ఓ లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తికి పరామర్శ

మాడ్గుల,జూలై14,ప్రభాతవార్త: మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన బుర్రి రాములు గత నాలుగు రోజుల క్రితం తన వ్యవసాయ పొలంలో పాముకాటుకు గురై హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి సోమవారం ఆయను పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్‌తో మాట్లాడి రాములు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌ను కోరారు.ఆసుపత్రిలో అయిన ఖర్చును తగ్గించాలని యజమాన్యంతో మాట్లాడారు. అనంతరం తన వ్యక్తిగత సాయం ఆయన భార్య చంద్రమ్మకు 5000 అందజేశారు.ధైర్యంగా ఉండాలని సూచించారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి

మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సోలీపూర్ గ్రామ యువకులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై13: ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపాలిటీకి కేటాయించిన 10శాతం స్థలాన్ని కొందరు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలానికి రక్షణ కల్పించాలని కోరుతూ సోలీపూర్ గ్రామస్థులు షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ సునీతకు వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామంలో సర్వే నెంబర్లు 30, 31లలో బిల్డింగ్ బ్లాక్స్ వెంచర్ ఉందని, వెంచర్ చేసినప్పుడు మున్సిపల్ శాఖకు పార్కు, ఇతర నిర్వహణల నిమిత్తం 10 శాతం స్థలాన్ని కేటాయించారని,ప్రస్తుతం ఆస్థలాన్నికొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న

చతుర్థి పూజలందుకున్న చందన లేపనుడు

-ఆలయాల్లో అభిషేకం-భక్తులకు అన్నదానం

భక్తుల పూజలందుకుంటున్న స్వయంభూ వరసిద్ధి వినాయకుడు

న్యాల్‌కల్, జూలై 14, ప్రభాతవార్త:
సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని హద్నూర్, రేజింతల్ గ్రామాల శివారులోని స్వయంభూ శ్రీవర సిద్ధివినాయక, శ్రీసిద్ధివినాయక ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఉదయం ఆయా ఆలయాల్లో స్వయంభూ విగ్రహాలకు అభిషేకంచేసి చందనలేపనంచేసి రంగరంగుపూలు, గరికతో అలంకరించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. రేజింతల్ సిద్ధివినాయక ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతోపాటు శ్రీసిద్ధిబుద్ధి సమేత వినాయక కళ్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. హద్నూర్ ఆలయంలో గ్రామభక్తుల సహకారంతో, రేజింతల్ ఆలయంలో ఆయాప్రాంతాలకు చెందిన (కర్ణాటక, బెంగళూరు, హైద్రాబాద్, జహీరాబాద్ తదితర)24మంది దాతల సహకారంతో ఆలయాలకు చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు.

ఆగస్టులో అంగారక సంకష్టహర చతుర్థి...
సంకష్టహర చతుర్థి తిథి మంగళవారం వస్తే అంగారక సంకష్టహర చతుర్థిగా స్వామివారికి పూజాకార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. మంగళవారం వచ్చే చతుర్థినాడు గణపతిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటే స్వామివారి కృపకు పాత్రులవుతాయని భక్తుల ప్రగాఢనమ్మకం. 2025 ఆర్థిక సంవత్సరంలో ఆగస్టులోనే అంగారక సంకష్టహర చతుర్థి వచ్చింది. అంగారక సంకష్టహర చతుర్థి పర్వదినాన రేజింతల్ గ్రామశివారులో కొలువున్న శ్రీసిద్ధివినాయకుడిని దర్శించుకునేందుకు కర్నాటక ప్రాంతంలోని బీదర్ పట్టణం నుంచి, తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్, సంగారెడ్డి, కామారెడ్డి ప్రాంతాల నుంచి భక్తులు స్వామివారిని స్మరిస్తూ కాలినడకన ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు.

తనిఖీలతో ఉలిక్కిపడ్డ ముస్లాపూర్

-110 మంది పోలీసులతో కార్డెన్ సెర్చ్
-66 వాహనాలు సీజ్

ముస్లాపూర్‌లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

అల్లాదుర్గం, జూలై 14, ప్రభాతవార్త:
అప్పుడే కోడి కూత కూసేందుకు సిద్ధమవుతుండగా ఇళ్ల తలుపులు శబ్దం కావడంతో కళ్లను తుడుచుకుంటూ, ఒళ్లు విరుచుకుంటే తలుపులు తీస్తే ఎదురుగా పోలీసులు. నిద్రతో కమ్ముకున్న కళ్లు ఒక్కసారిగా నిద్రమత్తుకు దూరమై ప్రజలు ఉలిక్కిపడ్డారు. సంఘ విద్రోహులను పట్టుకునేందుకే పోలీసులు వచ్చారని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్న సంఘటన సోమవారం మండలపరిధిలోని ముస్లాపూర్‌లో చోటు చేసుకుంది. ఉదయం మండలపరిధిలోని ముస్లాపూర్‌లో సిఐ రేణుకరెడ్డి ఆధ్వర్యంలో 10మంది ఎస్ఐలు, 110మంది పోలీసు సిబ్బంది, నార్కోటిక్ జాగిలాలతో గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. కార్డెన్‌సెర్చ్‌లోభాగంగా పోలీసులు గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీచేయగా ఎలాంటి పత్రాలు లేకుండా ఇళ్ల ముందున్న 60ద్విచక్రవాహనాలు, 4ఆటోలు, 2బొలేరో వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి ప్రసన్నకుమార్, సిఐ రేణుకరెడ్డిలు వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్‌సెర్చ్ నిర్వహించామన్నారు. వాహన చోదకులు తమవాహనాలకు సంబంధించిన పత్రాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ద్విచక్రవాహనాన్ని రోడ్డెక్కిస్తే విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమవంతు సహకారం అందించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని డిఎస్‌పి, సిఐలు హెచ్చరించారు.

స్థానికసంస్థల ఎన్నికల్లో అన్నిస్థానాల్లో జెండా ఎగరాలి

-నియోజకవర్గ కాంగ్రెస్ నేతలతో పిసిసి అధ్యక్షులు

గాంధీభవన్‌లో అందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు

అల్లాదుర్గం, జూలై 14, ప్రభాతవార్త:
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోకవర్గ పరిధిలోని ప్రతి స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా తమ వంతు కృషి సల్పాలని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారు. సోమవారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో అందోల్‌నియోజకవర్గంలోని ఆయామండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, ఎఎంసి చైర్మన్‌లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా ఆదేశానుసారం అన్ని ఎంపిటిసి, జడ్పిటిసి, పంచాయతీలపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడేలా చూడాలని, అందుకు అనుసరించాల్సిన పద్ధతులు, జాగ్రత్తలపై సిద్ధం కావాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేశామని, వాటిని ప్రజల్లోకి (ప్రతి గడపకు) తీసుకుపోయి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, వట్‌పల్లి, రాయికోడ్ మార్కెట్‌కమిటీ చైర్మన్‌లు లక్ష్మీశేషారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, పిసిసి సభ్యులు కిషన్, రేగోడ్ మాజీ జడ్పిటిసి సభ్యులు యాదగిరి, రేగోడ్, రాయికోడ్, టేక్మాల్, మునిపల్లి మండలాల అధ్యక్షులు దిగంబర్‌రావు, నిమ్మ రమేష్, బాలాజీ నర్సింలు, సతీష్, మాజీ ఎంపిపి అధ్యక్షులు రామ్‌రెడ్డి, రాజేందర్‌పాటిల్ నరసింహారెడ్డి, డి. సుబ్బారావు దేశ్‌పాండే, అంజయ్యగౌడ్ తదితరనేతలు పాల్గొన్నారు.

బుద్ధవిహార్‌ను సందర్శించిన బాలీవుడ్ నటుడు

బుద్ధుడిని దర్శించుకుంటున్న బాలీవుడ్ నటుడు గగన్‌మాలిక్

జహీరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:
రామాయణంలో రాముడిగా నటించిన ప్రముఖ బాలీవుడ్ నటులు గగన్ మాలిక్(ఇంటర్నేషనల్ బుద్ధిస్ట్ అంబాసిడర్) మండలపరిధిలోని బూచి నెల్లిలోని బుద్ధవిహార్‌ను సందర్శించారు. బుద్ధవిహార్ అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బాధ్యులకు పలు సూచనలు చేశారు.

కాళ్ళు మొక్కుత... ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయండి

-ప్లకార్డులతో ఎంపిడివో కార్యాలయం ముందు లబ్దిదారుల ఆందోళన
-నేడు కలెక్టర్ కార్యాలయంలో పత్రాలు ఇస్తానంటడంతో ఆందోళన విరమణ

ప్లకార్డులతో కార్యాలయం ముందు ఆందోళనచేస్తున్న లబ్దిదారులు

చేర్యాల, జూలై 14, ప్రభాతవార్త:
ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని లబ్దిదారులు చేర్యాల ఎంపిడివో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని లబ్దిదారులు ఉదయం 10 గంటలకే ఎంపిడివో కార్యాలయం వద్దకు చేరుకుని మహిళలు ప్లకార్డులతో కార్యాలయం ముందు నిరసన తెలపడంతో బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. అలాగే ఆందోళన చేస్తూ కార్యాలయం లోపలికి చొచ్చుకుని వెళ్ళి కార్యాలయం లోపలే బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని లబ్దిదారులను సముదాయించారు. ఆ సమయంలో ఎంపిడివో లేకపోవడంతో మధ్యాహ్నం అక్కడికే భోజనాలు తెప్పించుకుని చేశారు. మండలంలో కొందరికి మాత్రమే మంజూరు పత్రాలు ఇచ్చారని మరికొందరికి ఇవ్వకపోవడంతో అనుమానాలు వ్యక్తంచేస్తూ తమకు కూడా మంజూరైన పత్రాలు ఎందుకివ్వడం లేదని అధికారులను నిలదీశారు. ఆందోళన విషయాన్ని తెలుసుకుని మధ్యాహ్నం తరువాత ఇంచార్జ్ ఎంపిడివో మహబూబ్ అలీ కార్యాలయానికి రావడంతో లబ్దిదారులు ఆయనను ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే తమ నిర్మాణాలు నిలిచిపోయే పరిస్థితి ఉందని వెంటనే మంజూరుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంపిడివో స్పందించి జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లబ్దిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వనున్నట్లు తెలపడంతో లబ్దిదారులు ఆందోళనను విరమించుకుని వెళ్ళిపోయారు.

ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దగ్ధం

ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మను దగ్ధంచేస్తున్న తీన్మార్‌మల్లన్న కమిటీసభ్యులు

మునిపల్లి, జూలై 14, ప్రభాతవార్త:
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై తెలంగాణ జాగృతి కార్యకర్తల దాడికి నిరసనగా మునిపల్లి మండలం బుధేరా జాతీయ రహదారిపై తీన్మార్ మల్లన్న టీంసభ్యులు సోమవారం ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా తీన్మార్‌మల్లన్న టీం రాష్ట్రకమిటీ సభ్యులు రమేష్ యాదవ్ మాట్లాడుతూ బిసిల రిజర్వేషన్ల గురించి కేవలం మల్లన్న మాత్రమే మాట్లాడటం జీర్ణించుకోలేని అగ్రకులాలు ఆయనపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. మల్లన్నపైదాడిని ఖండిస్తున్నామన్నారు. మళ్లీ ఇలాంటిదాడులు పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు వుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల అధ్యక్షుడు జగన్, కార్యదర్శి శేఖర్‌గౌడ్, బిసి విద్యార్థినాయకులు శరత్‌కుమార్, వినోద్, మహేష్, రాజలింగం, ప్రభు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

-డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, జూలై 14, ప్రభాతవార్త:
ప్రజాపాలనల్లో సొంతింటికల కాంగ్రెస్‌తోనే సాధ్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణాఖేడ్ మండలపరిధిలోని అంత్వార్ గ్రామంలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడులేని వారి గోసతీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలన్న ఉద్దేశంలోభాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ఇల్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలక్ష్యంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈసంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేసిందని ఈనిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజూరు అవుతాయని పేర్కొన్నారు. మొదటివిడతలో ఇల్లు మంజూరైనవారు తక్షణమే తమ ఇళ్లనిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణదశలనుబట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు. నిర్మాణానికి ధనంలేనివారికి ప్రభుత్వం లక్షరూపాయల రుణం ఇస్తున్నట్టు, ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం గ్రామంలో నూతన సిసిరోడ్డు నిర్మాణనికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ దారం శంకర్‌సేట్, పండరిరెడ్డి మాజీ ఎంపిటిసి సంగమేశ్వర్‌పాటిల్, ప్రసన్న, జ్ఞానేశ్వర్‌రెడ్డి, శంకర్‌ముదిరాజ్, తదితర ముఖ్యనాయకులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై దేవతల కరుణాకటాక్షం ఉండాలి

-బిజెపి మండల అధ్యక్షుడు కావలి ఐలేష్

గుమ్మడిదల, జూలై 14, ప్రభాతవార్త:
గుమ్మడిదల మండల కేంద్రంలో గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోగల వీరన్నగూడెం, కట్టెనుకగూడెంలో పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మల బోనాల ఉత్సవంలో గుమ్మడిదల బిజెపిపార్టీ మండల అధ్యక్షులు కావలి ఐలేష్ పాల్గొని ప్రత్యేకపూజలు పురోహితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోగల గ్రామాలు మున్సిపల్ పరిధిలోగల ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవార్ల అనుగ్రహాలు ఉండాలని, సకాలంలో వర్షాలుకురవాలని కోరారని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుజల్పూర్ రాజు, మాజీ ప్రధాన కార్యదర్శి బుచ్చగారి రాంరెడ్డి, మండలకమిటీ సెక్రెటరీ కానుకుంట ముత్యాల గౌడ్, మండల సీనియర్ నాయకులు రామచందర్, బూత్ అధ్యక్షులు గంగా గౌడ్, రాంరెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, శేఖర్‌నాయక్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై విద్యార్థుల రాస్తా రోకో

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న విద్యార్థులు

గుమ్మడిదల, జూలై 14, ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగులో మెదక్ బాలనగర్ రహదారిపై సోమవారం ఎబివిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపాలిటీతోపాటు మండలంలోని ఆయాగ్రామాలలోని విద్యార్థులు అధికసంఖ్యలో హైదరాబాద్, నర్సాపూర్, మెదక్, రెండువైపులా పట్టణాలకి విద్యాభ్యాసానికి వెళ్తూ వస్తుంటారు. ఉదయం 7నుండి 10గంటల వరకు బస్సులు సరిగాలేకపోవడం విద్యార్థులు ఎక్కువగా ఉండడంతో రాకపోకలకు చాలా ఇబ్బంది గురవుతున్నారు. మెదక్ డిపో నుండి లేదా జీడిమెట్ల డిపో నుండి మరికొన్నిబస్సులను ఇదేసమయంలో కేటాయించి రోజువారి సమస్యకు ఉపశమనంకల్పించాలని కోరారు. తక్షణమే రవాణాశాఖ అధికారులు స్పందించి తగిన సమయంలో బస్సులను కేటాయించాలని కోరారు.

మహంకాళీ ఆలయ కమిటీ నియామకంపై హర్షం..

-టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు

రామాయంపేట, మున్సిపాలిటీ, జూలై 14, ప్రభాతవార్త:
రామాయంపేట పట్టణంలోని మహంకాళీ దేవాలయ రెనోవేషన్ కమిటీని నియమించడం హర్షనీయమని టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పలు ఆలయాలకు కమిటీలను ఏర్పాటుచేసిందన్నారు. అందులోభాగంగానే రామాయంపేట పట్టణంలోని మహంకాళీ ఆలయానికి 12మంది సభ్యులతో కూడిన రెనోవేషన్ కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈకమిటీ 1 సంవత్సరంపాటు ఉంటుందని తెలిపారు. కమిటీసభ్యులుగా దోమకొండ యాదగిరి సగర, మర్కు గంగారాం సగర, పిట్ల ప్రకాశ్, బైరం స్వప్న (కుమార్), దోరగళ్ల అనిత (శ్రీశైలం), దారం సంతోష్, భూమ కిషన్, గుడాల లింగం, బీర రామచంద్రం, మంగళి సత్యం, రమావత్ మంజుల (సుందర్‌సింగ్), సామల రవిలను నియమించినట్లు తెలిపారు. ఆలయకమిటీని నియమించడం పట్ల ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లామంత్రి దామోదర రాజనర్సింహ, మెదక్ యువ శాసనసభ్యులు డా.మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు

బెజ్జంకి, జూలై 14, ప్రభాతవార్త:
ఇసుకను అక్రమంగా రవాణాచేసినా, నిల్వచేసినా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ సౌజన్య తెలిపారు. మండలపరిధిలోని వీరాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వచేసిన ఇసుకడంప్‌లను గుర్తించి సోమవారం సీజ్‌చేశారు. అనంతరంనఆమె మాట్లాడుతూ ఇసుకను అనుమతులమేరకు రవాణా చేయాలని ఇందిరమ్మ ఇళ్లపేరుతో అనుమతులకుమించి రవాణాచేస్తే సహించేదిలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తమకు కేటాయించిన ట్రాక్టర్ల వెంట ఉండి ఇంటివద్ద ఇసుకను ఇంటి వద్ద పోయించుకోవాలన్నారు. ఇసుక రవాణా చేస్తున్న రవాణాదారులు ట్రాక్టర్లకు ట్రాలీలకు నంబర్లు బిగించాలన్నారు. ట్రాక్టర్ నడిపే వారు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఇసుక డంపులు ఏస్థలంలోనైతే లభ్యమవుతాయో ఆభూయజమానిపై సైతం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇసుక డంప్‌లను సీజ్ చేస్తున్న ఎస్ఐ సౌజన్య

రైతులకు సాగునీటిని విడుదల చెయ్యాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పద్మాదేవేందర్‌రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, జూలై 14, ప్రభాతవార్త:
ఘనపూర్ ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటిని విడుదలచేయాలని లేదంటే మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల రైతులతో పెద్ద ఎత్తున మెదక్‌జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాచేస్తామని మెదక్‌జిల్లా బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు కలెక్టరేట్ ఆవరణలో మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే మాటిమాటికి సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లా అంటారుతప్ప ఇక్కడి రైతులపరిస్థితి పట్టించుకున్న పాపాన పోవడంలేదని విమర్శించారు. సింగూరులో నీళ్లు ఉన్నప్పటికీ ఘనపూర్ ప్రాజెక్టుకు 0.4 టిఎంసిలు వాటాగా రావాల్సినవి విడుదల చేయడంలేదని విమర్శించారు. సింగూరు, కాళేశ్వరం జలాలు, కొండపోచమ్మసాగర్ నుండి హాల్దీ ప్రాజెక్టుకు సాగునీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేనిపక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రోటోకాల్ పాటించండి...
నర్సాపూర్, దుబ్బాక నియోజకవర్గంలోని నార్సింగ్, చేగుంట, గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ మండలాలలో అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యేలనుకాదని ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ఎమ్మెల్యేలు కానివారితో చేయిస్తున్నారని, అధికారులు ప్రోటోకాల్‌పాటించడంలేదని కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు ఆరేళ్ల మల్లికార్జునగౌడ్, బట్టి జగపతి, జిల్లాపరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, పట్టణపార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కోకన్వీనర్ కృష్ణగౌడ్, లింగారెడ్డి జుబేర్, న్యాయవాది జీవన్రావు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్ ఆర్ కె శ్రీనివాస్, మాయ మల్లేశం, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలగౌడ్, మెదక్ నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల మాజీ జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి హత్యకేసులో నిందితుల అరెస్టు

-కారు, బైకు స్వాధీనం
-విలేకరులతో వివరాలు వెల్లడించిన డిఎస్‌పి సైదానాయక్

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి సైదానాయక్

జహీరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:
జహీరాబాద్ పట్టణంలో శనివారంరాత్రి పట్టణానికిచెందిన మహ్మద్ తాజుద్దీన్‌ను హత్యచేసిన ముగ్గురు నిందితులను అరెస్టుచేసి హత్యకు ఉపయోగించిన కారు, మూడు ద్విచక్రవాహనాలను సోమవారం స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని పోలీసుఠాణాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి సైదానాయక్, సిఐ శివలింగంతో కలిసి మాట్లాడుతూ పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధికిచెందిన మహమ్మద్ హసన్, బసవేశ్వర వీధికిచెందిన మహమ్మద్ తాజుద్దీన్ అమావాస్య, పూర్ణిమ పర్వదినాలకు బాణామతి, జాదుమంత్రాలు చేస్తున్నాడన్న అనుమానంతో హసన్ తాజుద్దీన్‌కు బాణామతి చేయవద్దని పలుమార్లు హెచ్చరించినా వినకపోవడంతో తాజుద్దీన్‌పై కోపం పెంచుకుని హత్య చేయాలని హసన్ ఖురేషి శనివారం తాజుద్దీన్ జామామసీదుకు నమాజ్‌కు వెళ్తాడని గ్రహించి తన స్నేహితుడైన మాణిక్‌ప్రభు మహేలాకు చెందిన షేక్ ముక్రాంకు తెలిపి తాజుద్దీన్‌ను తన ఇంటికితీసుకురావాలని తెలు పగా షేక్ ముక్రం జామామసీదుకు వద్దకువెళ్లి మాట్లాడేది ఉందని తాజుద్దీన్‌ను తన ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని ఖురేషి వద్దకు చేరుకుని ముగ్గురు కలిసి చెన్నారెడ్డి కలనీలోని హసన్ ఖురేషికి చెందిన కొత్త ఇంటి వెనకాల చికిఎన్ సాజిద్‌కు చెందిన చెరుకుతోటలోకి తీసుకుపోయి అక్కడ హసన్, ముక్రంలు తాజుద్దీన్‌ను తాళ్లతో కాళ్లుచేతులు కట్టేసి చిత్రహింసలకు గురిచేసి హసన్ ఖురేషి తెచ్చుకున్న కమ్మ కత్తితో తాజుద్దీన్ మెడ, గొంతుపై దాడిచేసి హత్యచేశారన్నారు. శవాన్ని మూట కట్టి హసన్, ముక్రం అక్బర్ అనే మరోవ్యక్తితో కలిసి కారులో శవాన్ని తీసుకుపోయి జహీరాబాద్ పట్టణసమీపంలోని ఓబావిలో పడేశారన్నారు. ఆదివారం ఉదయం ముగ్గురువ్యక్తులు పోలీసుఠాణాలో లొంగిపోయారని వివరించారు. సోమవారం ముగ్గురునిందితులను రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తుచేస్తున్నామని డిఎస్‌పి సైదానాయక్ పేర్కొన్నారు. సమావేశంలో సిఐ శివలింగం, ఎస్ఐ వినయ్‌కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

సెంట్రింగ్ సామగ్రిని దొంగిలించిన ముఠా అరెస్ట్

-సుమారు రూ.5లక్షల విలువైన సామగ్రి, ఒక ఆటో స్వాధీనం
-9మంది నిందితుల రిమాండ్
-వివరాలు వెల్లడించిన పటాన్‌చెరు డిఎస్పి ప్రభాకర్

వివరాలు వెల్లడిస్తున్న పటాన్‌చెరు డిఎస్పి ప్రభాకర్

పటాన్‌చెరు, జూలై 14, ప్రభాతవార్త:
సంగారెడ్డిజిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ సెంట్రింగ్ మెటీరియల్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఓఆర్ఆర్ (ఔటర్‌రింగ్‌రోడ్) వద్ద నిల్వ ఉంచిన సుమారు రూ.5 లక్షల విలువైన నిర్మాణ పరికరాలను అమీన్‌పూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈకేసులో తొమ్మిదిమంది నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. సోమవారం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో డిఎస్పి ప్రభాకర్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. జూన్ 21, 22 తేదీలలో కంపెనీ సూపర్వైజర్ దివ్వెల కృష్ణ చైతన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో అంజన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వివిధ రకాల నిర్మాణ సామగ్రిని గుర్తించారు. వీటిలో ఇంటినిర్మాణానికి ఉపయోగించే పలు రకాల పైపులు, గోడల బార్లు, స్కాఫోల్డింగ్ వస్తువులు, ఇతర నిర్మాణ పరికరాలు ఉన్నాయి. ఈ అక్రమనిల్వపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. రహదారుల సమీపంలో ఇలాంటి మెటీరియల్ నిల్వచేయడం వల్ల ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వెళుతున్న ఒక త్రీ వీలర్ ఆటోను ఆపి చెక్‌చేయగా అందులో పాత నేరస్తులు ప్రసాద్, అనిత ఉండడం చూసి, వారందరిని అధికారులు తీసుకొని విచరించారు. మెడికల్ డివైస్ పార్కులు దొంగతనంచేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. నిందితులు గోసాయి జమున, మారాట ప్రసాద్, చాపల అనిత, గోసాయి రవీనా, గోసాయి రాహుల్, ఫాతిమా సైదా, గోశాయి నందిని, చాపల అంజలి, చాపల సుశీలలను అరెస్టుచేసి, వారివద్ద ఉన్న నిర్మాణ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈకేసును చాకచక్యంగా విచారించి నిందితులను అరెస్టుచేసిన అమీన్‌పూర్ సిఐ నరేష్, క్రైమ్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీహరి, క్రైం సిబ్బందిని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. సుమారు రూ.5లక్షల విలువగల సామగ్రితోపాటు ఒక ఆటో, రెండు ఐరన్‌రాడ్లు స్వాధీనం చేసుకున్నామని పోలీ